బీజేపీకి ఓటు వేస్తే బీఆర్‌ఎస్‌కు వేసినట్లే



మహబూబాబాద్ రూరల్: ప్రచారంలో పాల్గొన్న మురళీనాయక్



మహబూబాబాద్ అర్బన్: నాగలితో ప్రచారం చేస్తున్న మురళీనాయక్

● బీజేపీ అభ్యర్థి భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ అర్బన్: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే బీఆర్‌ఎస్‌కు వేసినట్లే అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని అనంతారం, గాంధీపురం, బేతోల్, రజాలీపేటలో శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మురళీనాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తామన్నారు. భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, పోతు రాజు రాజు, నాయకులు అజయ్ సారథిరెడ్డి, పిల్లి సుధాకర్, శ్రీనివాస్, ఉపేంద్రచారి, వీరునాయక్, సాయితేజ పాల్గొన్నారు.

మురళీనాయక్‌ను గెలిపించాలి

కేసముద్రం: మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్‌ను మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమీనాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా కేసముద్రం స్టేషన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్‌ను గెలిపించాలంటూ పార్టీ మండల్ల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి లక్ష్మి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు అశోక్‌స్టాలిన్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, పట్టణ అధ్యక్షుడు రావుల మురళీ, పోలెపాక నాగరాజు, ఉపసర్పంచ్ ఆరిద్రపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నెల్లికుదురు: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ యూత్ టౌన్ మాజీ అధ్యక్షుడు కె.భానుచందర్ 50మందితో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, మురళీనాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సత్యపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలాజీనాయక్, మానేందర్, రాజేష్, జగదీష్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని విస్మరించిన బీఆర్‌ఎస్

మహబూబాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాలు, పట్టణ ఆవాస ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిందని భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు, రజాలిపేట గ్రామాలతోపాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించాడు. ప్రచారంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ భూక్య ఉమా, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పోతరాజు రాజు, భూక్య సునీత, నాయకులు పిల్లి సుధాకర్, పెరుగు కుమార్, చిదిరాల జ్ఞానేశ్వర్, నీరుటి లక్ష్మీనారాయణ, మీసాల సురేష్, నీరుటి సురేష్ పాల్గొన్నారు.



నెల్లికుదురు: కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

మురళీనాయక్ పూజలు

జిల్లా కేంద్రంలోని శ్రీఅయ్యప్ప స్వామి వారి దేవాలయంలో మురళీనాయక్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

● మంత్రి సత్యవతిరాథోడ్



కేసముద్రం: ఇనుగుర్తిలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన శంకర్‌నాయక్

కేసముద్రం: నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తున్న మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ గండు ఐలయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మంత్రి, శంకర్‌నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. ఇనుగుర్తిని మండలంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి, ఇక్కడి ప్రజల చిరకాలవాంఛను నెరవేర్చిందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను పక్కనబెడితే, అసలు కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదని ఆమె విమర్శించారు. మా పార్టీలో ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెబుతాం, కాని మీకు ధైర్యం ఉంటే కాంగ్రెస్ పార్టీలో ఎవరూ ముఖ్యమంత్రి అనే విషయాన్ని చెప్పి ఓట్లు అడగాలన్నారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్‌ఎస్‌కు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేత వద్దిరాజు కిషన్, ఎంపీపీ వోలం చంద్రమోహన్, కేసముద్రం సొసైటీ చైర్మన్ దీకొండ వెంకన్న, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, ఇన్‌చార్జ్ జాటోత్ హరీశ్‌నాయక్ పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న శంకర్‌నాయక్

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

● బీఆర్‌ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్



మరిపెడ రూరల్: తాళ్లఊకల్‌లో మాట్లాడుతున్న రెడ్యానాయక్

మరిపెడ రూరల్: కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్‌ది ఎక్కడో సూర్యాపేట నాన్‌లోకల్ అని, తనది పక్కాలోకల్ అని ప్రజలు ఆలోచించి తనకే ఓటు వేయాలని డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఎన్నికల్లో భాగంగా శనివారం మరిపెడ మండలం తాళ్లఊకల్, పాంబండతండా, చింతలగడ్డతండా, బావోజిగూడెం, రాంపురం, బురికితండా, నీలికుర్తి, పర్కజలతండా, ఎల్లంపేట గ్రామాల్లో ప్రజాఆశీర్వాద ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. రెడ్యానాయక్ మాట్లాడుతూ.. ముందుగా ఉమ్మడి తాళ్లఊకల్ గ్రామంలో పర్యటించి చుట్టు ప్రాంతాల్లో ఉన్న 22 గ్రామాలను కలిపి తాళ్లఊకల్‌ను మండల కేంద్రంగా చేయనున్నట్లు అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ వాళ్ల చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రాంపల్లి రవి, వీపీవోల రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బోలగాని మన్మథ, భూక్య మల్సూర్, గుగులోతు పాక, తప్పెట్ల ఉప్పమ్మ, బేబీరాణిరెడ్డి, గుడిపూడి శ్రీనివాసరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెడ్యానాయక్ గెలుపు ఖాయం

నర్సింహులపేట: డోర్నకల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ గెలుపు ఖాయమని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కాలసాని దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటుగా తండాలు, గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బొల్లం రమేష్, కొండబత్తిని జగదీశ్వర్, రమేష్, నాగన్న, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

దంతాలపల్లి: డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు శనివారం ప్రచారం నిర్వహించారు. రెడ్యానాయక్ చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సంపెట రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫాంహౌస్ పాలనకు స్వస్తి పలుకుదాం

గూడూరు: రాష్ట్ర సాధన పేరుతో అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్ దోపిడీ చేయడమే కాక ఆయన చేస్తున్న ఫాంహౌజ్ పాలనకు స్వస్తి పలకాలని పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం 500 మంది కాంగ్రెస్ నాయకులు గ్రూపులుగా ఇంటింటి ప్రచారం చేపట్టి చేపట్టారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. రాష్ట్రాన్ని కేసీఆర్, మానుకోటను ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ భూ కబ్జాలు చేస్తూ దోచుకుంటున్నాడని అన్నారు. అలాంటి దోపిడీ కేసీఆర్ ఫాం హౌజ్ పాలనకు గుడ్‌బై చెపుతూ, చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం బీఆర్‌ఎస్‌కు చెందిన 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు ఏపూరు రవీందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ, జిల్లా ఎన్నిక ప్రచార కమిటీ చైర్మన్, తీగలవేణి ఎంపీటీసీ వేంవాసుదేవరెడ్డి, బాలునాయక్, సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లింగారెడ్డి

విద్యార్థులు వినూత్న ఆవిష్కరణలు చేయాలి

పెద్దవంగర: విద్యార్థులు వినూత్న ఆవిష్కరణలు సృష్టించాలని హెచ్‌ఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపై 6, 7వ తరగతి విద్యార్థులకు వినూత్న ఆవిష్కరణలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే



చాయ్ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి



ఓటు అభ్యర్థిస్తున్న నాగజ్యోతి

● బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

ములుగు: ములుగు జిల్లాను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ములుగు పట్టణంలో వాణిజ్య సముదాయాల్లో వ్యాపారస్తులను కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే సీతక్కకు లేదని అన్నారు. కనీసం సొంత ఊరులో కూడా పూర్తి స్థాయిలో మంచి నీళ్లు ఇవ్వలేక పోయిందన్నారు. తాను సర్పంచ్‌గా ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు ములుగులో చేసిన అభివృద్ధి ఏంటో 20 ఏళ్ల రాజకీయంలో ఉన్న సీతక్క చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని సవాలు చేశారు. గట్టమ్మ సాక్షిగా సవాల్ స్వీకరించాలని అన్నారు. మల్లంపల్లి మండలం ప్రకటన, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, చందూలాల్ తనయుడు ధరం సింగ్, మసర గాని వినయ్ కుమార్, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు విజయ్, ఉపాధ్యక్షుడు శరత్, సుధీర్ యాదవ్ ఉన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించి కేసీఆర్‌ను గద్దెదించాలి



ఎస్ఎస్ తాడ్వాయి: సీతక్కకు స్వాగతం పలుకుతున్న మహిళలు



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న సీతక్క

● కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క

ఎస్ఎస్‌తాడ్వాయి: కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం కేసీఆర్‌ను గద్దెదించాలని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సీతక్క ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల కష్టాల్లో వెన్నంటూ ఉంటూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించానని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రిగా ప్రజా సేవకురాలుగా ఈప్రాంతాన్ని అద్భుతమైన అభివృద్ధి చేస్తానన్నారు. సీతక్క సమక్షంలో 30 వివిధ పార్టీకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, మండల గౌరవ అధ్యక్షుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు రేగ కల్యాణి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్‌హుస్సెన్, మండల ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గంగారం: ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క గెలుపు కోరుతూ గంగారం మండలంలోని మడగూడెం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

గోవిందరావుపేట: ఎమ్మెల్యే సీతక్కతోనే మహిళ సాధికారత వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునీత అన్నారు. మండల కేంద్రంలోని పస్రా గ్రామంలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మాదవి, జాడి జ్యోతి, రజిత, రమ, స్రవంతి, స్వరూప, సుగుణ, శాంత, భద్రమ్మ, గడెం వసంత, మల్లమ్మ, మౌనిక, శివకళ పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): కాంగ్రెస్ పార్టీతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పేర్కొన్నారు. శనివారం సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండలంలోని వంట కార్మికులను, హమాలి కార్మికులను కలిసి సీతక్కను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి నర్సయ్య, శోభ, ప్రమీల, శారద పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

ఏటూరునాగారం: రాష్ట్ర సాధన కోసం అన్నింటిని భరించి తెగించి సాధించి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం పాలిస్తోందని, ఆ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, రాష్ట్ర నాయకులు చింతకింది కుమారస్వామి, సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దోపిడీ పాలన చేసిన బీఆర్‌ఎస్‌ను ఓడించి సీతక్కను గెలిపించాలన్నారు.

బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

చిన్నగూడూరు: బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీఓ కిన్నెర యాకయ్య అన్నారు. మండల కేంద్రంలో స్వీప్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్ శనివారం సాయంత్రం కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీఓ యాకయ్య మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండి, ఓటు హక్కు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తప్పకుండా బాధ్యతగా ఓటు వినియోగించుకోవాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లోను కాకుండా నీతి, నిజాయితీతో నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు.

నాడు కాళ్లు మొక్కి నేడు దూషిస్తున్నారు..



డోర్నకల్: తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చినందుకు నాడు సోనియాగాంధీ కాళ్లు మొక్కిన కేసీఆర్ నేడు దూషిస్తున్నాడని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామసహాయం సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాంచంద్రునాయక్, నాయకులు మాలోత్ నెహ్రూనాయక్, బత్తుల శ్రీనివాస్‌యాదవ్, డీఎస్ జగదీష్, మాదా శ్రీనివాస్, హనుమంతరావు, గంగాధర్, రామయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నర్సింహులపేట: మండలంలోని ముంగిమడుగు, వంతడపల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం వీరయ్య ప్రారంభించారు. కార్యక్రమాల్లో మండల సమైఖ్య అధ్యక్షురాలు దొనికేన కొమురమ్మ, మెరుగు శోభ, మంగమ్మ, సీసీలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి



గంగారం: డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బీజేపీ అభ్యర్థి అజ్మీర ప్రహల్లాద్ అన్నారు. గంగారం మండలంలోని పూనుగొండ్లలోని పగిడిద్దరాజు దేవాలయంలో ములుగు బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్ ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాడు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఒక్కటే..

● ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్‌నాయక్



కేసముద్రం: ప్రచారం చేస్తున్న హుస్సేన్‌నాయక్

కేసముద్రం: బీఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనని, ప్రజలు ఆ రెండు పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్ విమర్శించాడు. శనివారం మండలంలోని పెనుగొండ, బేరువాడ, సబ్‌స్టేషన్‌తండా జీపీ, ధన్నసరి, కేసముద్రంస్టేషన్, వెంకటగిరి, ఇంటికన్నె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపిస్తే, వారు బీఆర్‌ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. బీజేపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్ తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. మానుకోట గడ్డకు సీఎం కేసీఆర్ వచ్చి 20 నిమిషాలు కూడా మాట్లాడలేదన్నారు. ఇక్కడి ప్రజలకు అండగా నిలిచేందుకు ప్రధాని మోదీ మానుకోట గడ్డకు వస్తున్నాడన్నారు. బీజేపీని మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాదిల నర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

నెల్లికుదురు: ఎస్సీ వర్గీకరణ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోనే సాధ్యమని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చందు రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హుస్సేన్‌నాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

సంక్షిప్త సమాచారం

ఎన్డీ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలి

గార్ల: ఇల్లెందు న్యూడెమోక్రసీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మోకాళ్ల కృష్ణ ను గెలిపించాలని కోరుతూ పార్టీ మండల కార్యదర్శి సక్రు శనివారం ప్రచారం నిర్వహించాడు. కార్యక్రమంలో గణేష్, వీరభద్రం, శంకర్, వెంకన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించండి

గార్ల: ఇల్లెందు సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వీరస్వామి, లోకేశ్వరరావు, రాజారావు, రేకం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

నర్సింహులపేట: మండలంలోని పకీరాతండా గ్రామ సర్పంచ్ భూక్య శంకర్ బీఆర్‌ఎస్ పార్టీని వీడి శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాడు.

పోలీసుల సోదాలు

గూడూరు: మండల కేంద్రంలోని పలు పార్టీల ముఖ్య నాయకుల ఇళ్లలో శనివారం పోలీసులు సోదా చేశారు. ఎస్సై రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. బీజేపీకి చెందిన చెవులపల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వాంకుడోతు కొమ్మాలునాయక్ ఇంట్లో ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేందుకు నగదు డబ్బును నిల్వ చేశారనే విశ్వసనీయ సమాచారం మేరకు సోదా చేయగా డబ్బులు లభించలేదన్నారు.

బీజేపీలో చేరిక

గూడూరు: మండలంలోని దామరవంచకు చెందిన బాల్యతో పాటు పలువురు వ్యక్తులు శనివారం బీఆర్‌ఎస్ పార్టీ నుంచి బీజేపీలో మాజీ జెడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. కార్యక్రమంలో కాయితోజు జనార్దన్, పుప్పాల రాంచంద్రు, లకావత్ రవి, అజ్మీర వీరన్న, బానోతు వస్రాం, రాముడు పాల్గొన్నారు.

అనసూర్య ఆశయాలను సాధిద్దాం

నెహ్రూసెంటర్: ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొమ్మనబోయిన అనసూర్య ఆశయాలను సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ అన్నారు. అనసూర్య సంతాప సభ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, మంద పద్మ, సోమక్క, యాకూబీ, తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో పతకాలు

మహబూబాబాద్ అర్బన్: ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్‌లో జిల్లా కేంద్రానికి చెందిన లెర్నింగ్ ట్రీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ యాళ్ల సాధన రెడ్డి శనివారం తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

కురవి: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలైన సంఘటన శనివారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజీ) శివారు పెద్దతండా జీపీ పరిధిలోని భద్రాచలం ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. పెద్దతండాకు చెందిన బాలు, బంచరాయి తండాకు చెందిన బాదావత్ రమేష్ ద్విచక్రవాహనాలపై వేర్వేరుగా వస్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఇరువురిని మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. బాదావత్ రమేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

ప్రజాగొంతుకను గెలిపించండి

నెహ్రూసెంటర్: దోపిడీ, అవినీతి పాలకవర్గాలను ఈ ఎన్నికల్లో ఓడించి, ప్రజల పక్షాన నిత్యం పోరాటాలు నిర్వహించే ప్రజాగొంతుక సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ అభ్యర్థి బట్టు బిన్నమ్మను గెలిపించాలని రాష్ట్ర నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, అవునూరి మధు అన్నారు. శనివారం బిన్నమ్మను గెలిపించాలని రోడ్‌షో ద్వారా ప్రచారం నిర్వహించారు.

రూ.లక్ష ఆర్థికసాయం



గార్ల: గార్లలోని చాపల మార్కెట్ రోడ్డులో హోటల్ నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన బూర్ల సంపత్ కుటుంబానికి అతని స్నేహితులు రూ.1,15,579 నగదును మృతుడి భార్యకు నగదును అందజేశారు.

కోతుల బెడదకు నివారణ చర్యలు



పెద్దవంగర: పంటలను కోతులు నాశనం చేస్తుడండంతో రైతులు నష్టపోతున్నారని బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకులు, బొమ్మకల్లు గ్రామ అధ్యక్షుడు రెడ్డాబోయిన గంగాధర్ యాదవ్, మండల అన్నారు. మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు సాకారంతో శనివారం కోతుల బెడదకు నివారణ చర్యలు చేపట్టారు.